క్లుప్తంగా

ఇసుక అక్రమంగా తరలిస్తే చర్యలు

కలికిరి: అక్రమంగా ఇసుకను ఎవరు తరలించినా చర్యలు తప్పవని ఎస్ఐ లోకేష్ హెచ్చరించారు. శుక్రవారం ఇసుక అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్ల యజమానులకు జరిమానా విధించినట్లు ఎస్ఐ తెలిపారు. మండల పరిధిలోని గుండ్లూరు గ్రామం జగిలవాండ్లపల్లి వద్ద బాహుదానది నుంచి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను ఎస్ఈబి అధికారులు తనిఖీ చేయగా రెండు ట్రాక్టర్లు ఎటువంటి అనుమతులు లేకుండా పట్టుబడ్డాయి ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రూ.10వేలు జరిమానా విధించి, హెచ్చరించినట్లు ఎస్ఐ తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఇసుక తరలించాలని సూచించినట్లు తెలిపారు.

యోగాతో మానసిక ఆరోగ్యం

కేవీపల్లె : నిత్యం యోగా సాధన చేయడం వలన మానసిక ఆరోగ్యం లభిస్తుందని ఎంపీటీసీ సూర్యనారాయణరెడ్డి అన్నారు. మెగా హెల్త్ మేళా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని గ్యారంపల్లె పీహెచ్‌సీలో యోగాపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ దినచర్యలో యోగా అలవాటు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ రెడ్డెప్ప, డాక్టర్ ఉదయ్ కిరణ్, డాక్టర్ పావనగారి, పీహెచ్‌సీ సిబ్బంది రేఖానాయక్, రెడ్డెమ్మ, శ్యామల, గంగాధర్,శోభారాణి, నాగరాజమ్మ, సరితాబేబి, హేమలత తదితరులు పాల్గొన్నారు.

పోక్సో కేసులో నిందితుడు అరెస్ట్

నిమ్మనపల్లె : మైనర్ బాలికను పెళ్లి చేసుకుంటానని నమ్మించి గర్భవతిని చేసిన నిందితుడు గోవిందప్పగారి నారాయణ (32)ను అరెస్ట్ చేసినట్లు ఇన్‌చార్జి ఎస్ఐ సుధాకర్ తెలిపారు. మండలంలోని వెంగంవారిపల్లె పంచాయతీకి చెందిన ఓ మైనర్ బాలిక (17)ను సాగిబండవారిపల్లెకు చెందిన చంద్రయ్య కుమారుడు గోవిందప్పగారి నారాయణ పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేశాడు. ఈ విషయంపై బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. డీఎస్పీ కేశప్ప గురువారం సాయంత్రం నిందితుడు నారాయణను రాచవేటివారిపల్లె క్రాస్ వద్ద అరెస్ట్ చేసినట్లు తెలిపారు. నిందితున్ని శుక్రవారం రిమాండ్ నిమిత్తం కోర్టుకు హాజరుపరచినట్లు తెలిపారు.

సారా ఊట ధ్వంసం

ములకలచెరువు: ములకలచెరువు సర్కిల్ పరిధిలోని పెద్దమండ్యం మండలంలో సారా ఊట ధ్వంసం చేసినట్లు ఎస్ఈబీ సీఐ మల్లిక శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీఐ కథనం మేరకు... ఎన్‌ఓపి తండా సమీపంలో సారా వండుతున్నట్లు ముందస్తు సమాచారంతో సిబ్బందితో కలిసి దాడి చేశామని పేర్కొన్నారు. 400 లీటర్ల సారా ఊట ధ్వంసం చేసినట్లు తెలిపారు.

వేసవిలో జాగ్రత్తలు పాటించండి

పీలేరు రూరల్ : రోజు రోజుకు ఎండలు మండుతుండడంతో వడదెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు పాటించాలని హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని తలపులలో ఆరోగ్య జాగత్తలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక ఉష్ణోగ్రతతో శరీరంలోని నీరు అందులోని లవణాలు చెమట రూపంలో త్వరగా ఆవిరైపోతుందన్నారు. వృద్ధులు వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందని నిమ్మరసం, కొద్ది ఉప్పు కలిపిన మజ్జిగ, పండ్ల రసాలు, కొబ్బరినీరు, చెరుకురసం, ఓఆర్ఎస్ ద్రావణం తీసుకోవాలన్నారు. ఎవరైనా వడదెబ్బకు గురైతే దగ్గరలోని ఉచిత చికిత్స నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించాలన్నారు. కార్యక్రమంలో పీహెచ్ఎన్ వెంకటసుబ్బమ్మ, ఏఎన్ఎం నాగవేణి, సీహెచ్‌వో కుముద తదితరులు పాల్గొన్నారు.

చీటింగ్ కేసు నమోదు

మదనపల్లె : ఓ వ్యక్తిని మోసగించిన ఘటనలో కోర్టు ఆదేశాల మేరకు మరో వ్యక్తిపై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు టూటౌన్ ఏఎస్ఐ రమణ తెలిపారు. వివరాలు... పట్టణంలోని గొల్లపల్లె సర్కిల్ ప్రాంతానికి చెందిన సాదిక్‌బాషా 2021లో పట్టణంలోని ఎస్‌బీఐకాలనీకి చెందిన సజ్జల భాస్కర్‌రెడ్డికి తన ఇంటిని అద్దెకు ఇచ్చాడు. అడ్వాన్స్‌గా రూ.5 లక్షలు తీసుకుని నెలకు రూ.5వేలు అద్దె ఇచ్చేలా ఒప్పందం చేసుకున్నాడు. అయితే భాస్కర్‌రెడ్డి ఒప్పంద పత్రంలోని సాదిక్‌బాషా సంతకాలను పోర్జరీ చేసి నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి ఇంటిని తాను కొనుగోలు చేసినట్లుగా మార్చుకున్నాడు. ఈ విషయం సాదిక్‌బాషాకు తెలియడంతో స్థానిక కోర్టును ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఆ మేరకు బాధ్యులపై కేసు నమోదు చేయాల్సిందిగా కోర్టు ఆదేశించడంతో టూటౌన్ పోలీసులు నిందితులు భాస్కర్‌రెడ్డిపై చీటింగ్ కేసు నమోదు చేశారు.

రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

మదనపల్లె సిటీ: రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని డీవైఈఓ క్రిష్ణప్ప అన్నారు. శుక్రవారం స్థానిక సొసైటీకాలనీలో స్కౌట్స్ గైడ్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. 38 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ ప్రభాకర్‌రెడ్డి, బ్లడ్‌బ్యాంకు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అమరావతి, స్కౌట్స్,గైడ్స్ మాస్టర్ చంద్రశేఖర్, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కేశవరెడ్డి పాల్గొన్నారు.

అంబేడ్కర్ స్ఫూర్తిని కొనసాగిద్దాం




అంబేడ్కర్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే నవాజ్‌బాషా, ఎంపీపీ రెడ్డెమ్మ , వాల్మీకిపురం: అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

మదనపల్లె : ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేడ్కర్ రాజ్యాంగ స్ఫూర్తిని ప్రజలందరూ కొనసాగించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. శుక్రవారం పట్టణంలోని అంబేడ్కర్ కూడలిలో జరిగిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. మాలమహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు యమలా సుదర్శనం, మున్సిపల్ వైస్ ఛైర్మన్ జింకా వెంకటాచలపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తట్టి శ్రీనివాసులురెడ్డి, టూటౌన్ సీఐ మురళీకృష్ణ, దళిత నాయకులతో కలిసి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్‌ను ప్రపంచ మేధావిగా కీర్తించడం దేశానికి గర్వకారణమన్నారు. పీడిత ప్రజలు తమ సమస్యలు లేవనెత్తేందుకు హక్కులు సాధించుకునేందుకు వారికి గొంతుకనిచ్చాడని పేర్కొన్నారు. ఎంతో దూరదృష్టితో మేధా సంపత్తితో పేదలు, రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పని చేశారన్నారు. ప్రజలందరూ తమ భావప్రకటన స్వేచ్ఛను అనుభవించడానికి, 18 ఏళ్లు నిండిన ప్రతి భారతీయుడు ఓటు హక్కు కలిగి ఉండటానికి అంబేడ్కర్ కారకుడయ్యారన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రెడ్డెమ్మ, వెలుగు చంద్రలతో కలిసి అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. వైస్ ఎంపీపీ వెంకటరమణ, ఎంపీడీవో తాజ్‌మస్రూర్‌లు పాల్గొన్నారు. జీఎంఆర్.పాలిటెక్నికల్ కాలేజీ, చైతన్య స్కూల్, వశిష్ట స్కూల్‌లలో జరిగిన అంబేడ్కర్ జయంతి వేడుకలకు హాజరయ్యారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు. మున్సిపల్ కార్యాలయంలో సర్పంచ్ మనూజారెడ్డి, వైస్ చైర్మన్ జింకా వెంకటాచలపతి, కౌన్సిలర్లతో కలిసి అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వాసుపత్రిలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ పద్మాంజలిదేవి, ఆర్ఎంవోదివాకర్‌లు సిబ్బందితో కలిసి అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు.

అంబేడ్కర్ మార్గం అనుసరణీయం

నిమ్మనపల్లె : భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ చూపిన మార్గం ఎల్లవేళలా అనుసరణీయమని ఎంపీడీఓ లీలామాధురి అన్నారు. శుక్రవారం అంబేడ్కర్ జయంతి వేడుకలను దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బస్టాండులోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ సీఆర్.మంజుల సిబ్బందితో కలిసి నివాళులర్పించారు. బస్టాండులో దళిత సంఘాల నాయకులు విగ్రహానికి పూజలు చేసి నివాళులర్పించారు. రాచవేటివారిపల్లె సచివాలయంలో సర్పంచ్ సుబ్రహ్మణ్యం, ఏపీ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి శోభ అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు.

వాల్మీకిపురంలో..

వాల్మీకిపురం: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేడ్కర్ జయంతిని శుక్రవారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. స్థానిక గాంధీ బస్టాండ్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేడ్కర్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల అభివృద్ధి కోసం కృషి చేశారన్నారు. బడుగు బలహీన వర్గాల నిమ్మజాతుల వర్గాల ఆశాజ్యోతి అన్నారు. అలాగే మండలంలోని చింతపర్తిలో వైస్ ఎంపిపిలు కిరణ్ కుమార్, వెంకట్రమణ, పట్టణంలో కొత్తపేట వీధిలో విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు శంకర ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ గంగులమ్మ, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంబేడ్కర్ జయంతి

కలికిరి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నూర్జహాన్, జెడ్పీటీసీ సభ్యురాలు పద్మజ, ఎంపీడీఓ గంగయ్య లు అంబేడ్కర్ చిత్రపటానికి పూమాలలు వేసి నివాళులు అర్పించారు. గుట్టపాళెం సచివాలయంలో సర్పంచ్ వెంకటరెడ్డి, మేడికుర్తి సచివాలయంలో మండల ప్రత్యేక ఆహ్వానితుడు రత్నశేఖర్ రెడ్డిలు అంబేడ్కర్ చిత్రపటానికి పూజలు నిర్వహించారు. కలికిరి పట్టణంలో దళిత సంఘాల నేతలు అంబేడ్కర విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు చేశారు.

గుర్రంకొండలో..

గుర్రంకొండ: స్థానిక మండల పరిషత్ కార్యాలయంతో పాటు అన్ని సచివాలయాల్లో శుక్రవారం అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ జీవితం అందరికి ఆదర్శనీయమని పలువురు వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో ఏఓ నాగశివారెడ్డి సర్పంచ్ మెహర్‌తాజ్, ఉపసర్పంచ్ కొండేటి సుమలత, ఈఓ బ్రహ్మనందరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు మణికుమార్‌లు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి

పీలేరు : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని మాజీ ఎమ్మెల్యే జీ.వి. శ్రీనాథరెడ్డి అన్నారు. శుక్రవారం అంబేడ్కర్ జయంతిని పీలేరులో వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి ఉన్నతమైన రాజ్యాంగాన్ని ప్రసాదించారని కొనియాడారు. అంబేడ్కర్‌ను యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ డాక్టర్ హబీబ్‌బాషా, మహితాఆనంద్, ఎన్.వి. చలపతి, భాస్కర్‌రెడ్డి, వివిధ సంఘాల నాయకులు ధరణి కుమార్, ఎస్. సుధాకర్‌బాబు, బలరాం, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఆదర్శం

కేవీపల్లె : అంబేడ్కర్ నేటి యువతకు ఆదర్శప్రాయుడని ఎంపీపీ ఈశ్వరమ్మ, జెడ్పీటీసీ గజ్జెల శృతి అన్నారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం కేవీపల్లెలోని అంబేడ్కర్ విగ్రహానికి వివిధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే ఎంపీడీవో కార్యాలయంలో నివాళులర్పించారు. వివిధ సంఘాల ఆధ్వర్యంలో చాందినీబండిపై అంబేడ్కర్ చిత్రపటాన్ని గర్నిమిట్ట నుంచి కేవీపల్లె అంబేడ్కర్ విగ్రహం వరకు ఊరేగింపు చేపట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ యువజన విభాగం మండల కన్వీనర్ గజ్జెల శీన్‌రెడ్డి, నాయకులు ముల్లంగి చంద్రయ్య, మల్లికార్జున, దినేష్‌రెడ్డి, రత్నాకర్‌రెడ్డి, సైపుల్లాఖాన్, చంద్ర, అశోక్, శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

కలకడలో..

కలకడ : అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా నేటి యువత ఉండాలని సీఐ నాగేంద్ర, ఎంపీపీ శ్రీదేవి అన్నారు. శుక్రవారం అంబేడ్కర్ జయంతి సందర్భంగా కలకడ ఆర్టీసీ బస్టాండ్ వద్ద, వెలుగు కార్యాఆలయం, పోలీస్ స్టేషన్‌లో అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ తిప్పేస్వామి, ఎంపీడీఓ నారాయణ, ఏపీఎం రమేష్, మాలమహానాడు అధ్యక్షులు డాక్టర్ దామోదర్, నాగన్న, కిరణ్‌కుమార్, నటరాజు, చంద్రయ్య, నరసింహులు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు అంబేడ్కర్

తంబళ్లపల్లె: అంబేడ్కర్ అందరికీ ఆదర్శప్రాయుడని ఎమ్మార్పీఎస్ నాయకుడు మల్లికార్జున, వైఎస్సార్‌సీపీ బీసీ నాయకులు సురేంద్ర కొనియాడారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే ఎంపీడీవో ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో అన్ని గ్రామ సచివాలయాలలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు అంబేడ్కర్ చిత్రపటానికి నివాళి అర్పించారు.

పెద్దతిప్పసముద్రం: మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అంబేడ్కర్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ మహమూద్, జెడ్పీటీసీ శివన్న, సచివాలయ మండల కన్వీనర్ డ్రిప్ రమణ, ఎంపీడీవో గిరిధర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ తమక శంకర, ఎంపీటీసీ చంద్రశేఖర్, బాస్ నాయకులు రామచంద్ర, కాట్నగల్లు రమణతో పాటు పార్టీలకతీతంగా నాయకులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

స్ఫూర్తి ప్రదాత అంబేడ్కర్

ములకలచెరువు: ఆర్థిక అసమానతలు, అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడి, అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన స్ఫూర్తి ప్రదాత డాక్టర్ అంబేడ్కర్ అని ప్రజాప్రతినిధులు, అధికారులు, దళిత నాయకులు అన్నారు. స్థానిక మండల కేంద్రంలో శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం, వినాయక్‌నగర్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద, అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ సాయిలీలా, జెడ్పీటీసీ సభ్యుడు మోహన్ రెడ్డి, ఎంఈఓ వెంకటరమణ, ఉపాధ్యాయులు అమరనాథ్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, దళిత నాయకులు ప్రసాద్, రెడ్డెప్ప, నరసింహులు ఉన్నారు.

అందరివాడు అంబేడ్కర్

బి.కొత్తకోట: రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ అందరివారని మున్సిపల్ అనంతపురం ఎస్ఈ ఆర్.శ్రీనాథ్ రెడ్డి అన్నారు. శుక్రవారం నగర పంచాయతీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శంకరయ్య, సిబ్బంది అంబేడ్కర్‌కు నివాళులర్పించారు. మాలమహానాడు ఆధ్వర్యంలో బైపాస్‌రోడ్డు నుంచి దిగువబస్టాండ్, మెయిన్‌రోడ్డు మీదుగా జ్యోతిచౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఎమ్మార్పీఎస్, బాస్, బీజేపీ నాయకులు అంబేడ్కర్ విగ్రహానికి నివాళుర్పించారు.

పెద్దమండ్యం: స్థానిక ఎంపీడీవో, తహశీల్దార్ కార్యాలయాలలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అధికారులు నివాళిలర్పించారు. అలాగే మండలంలోని ఆయా గ్రామ సచివాలయాలలో సర్పంచ్‌లు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. స్థానిక బస్టాండు కూడలిలో అంబేడ్కర్ విగ్రహానికి ఎంఆర్‌పిఎస్ నాయకులు పూలమాలలు వేశారు.

మహనీయుడు అంబేడ్కర్

కురబలకోట: కష్టాలను, అడ్డంకులను ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవచ్చన్న తాత్వికతకు అంబేడ్కర్ జీవితమే నిదర్శన మని వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి, మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీ బి. దస్తగిరి పేర్కొన్నారు. తెట్టు దళిత వాడలో మండలంలోనే తొలిసారిగా అంబేడ్కర్ విగ్రహాన్ని స్థానికుల ఆధ్వర్యంలో శుక్రవారం ఆవిష్కరించారు.

రామసముద్రం: మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో అంబేడ్కర్ చిత్రపటాన్ని ఉంచి పూజలు చేసి నివాళులర్పించారు. మండల కేంద్రంలోని అంబేడ్కర్ కూడలిలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి ఎంపీపీ కుసుమకుమారి , మండల కన్వీనర్ భాస్కర్‌గౌడు, సింగిల్‌విండో చైర్మన్ కేశవరెడ్డి, వైస్ ఎంపీపీ రమణారెడ్డి, డాక్టర్ సుందరం పూలమాలలు వేసి నివాళులర్పించారు.



అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు



నిమ్మనపల్లె బస్టాండులో అంబేడ్కర్ విగ్రహానికి నివాళి



పీలేరులో అంబేడ్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే జి.వి శ్రీనాథరెడ్డి



కలికిరి మండల పరిషత్ కార్యాలయంలో..



కేవీపల్లె : ఎంపీడీవో కార్యాలయంలో..



కలకడలో కేక్‌కట్ చేస్తున్న సీఐ నాగేంద్ర



తంబళ్లపల్లె: అంబేడ్కర్ చిత్రపటానికి నివాళి






పెద్దతిప్పసముద్రంలో నివాళి అర్పిస్తున్న దృశ్యం, ములకలచెరువు: అబేడ్కర్ విగ్రహానికి నివాళి, బి.కొత్తకోట: మాలమహానాడు కార్యకర్తల ప్రదర్శన, కురబలకోట: తెట్టు దళితవాడలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

తాగునీటి సమస్య పరిష్కారానికి అమృత్ నిధులు

– పబ్లిక్‌హెల్త్ డిపార్ట్‌మెంట్ ఎస్ఈ శ్రీనాథరెడ్డి

మదనపల్లె : మున్సిపాలిటీల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి అమృత్ -2 లో భాగంగా నిధులు త్వరలోనే మంజూరవుతాయని పబ్లిక్ హెల్త్ డిపార్ట్‌మెంట్ ఎస్ఈ శ్రీనాథరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మదనపల్లె మున్సిపాలిటీకి సంబంధించి తాగునీరు అందిస్తున్న చిప్పిలి సమ్మర్‌స్టోరేజ్ ట్యాంకును పరిశీలించారు. వేంపల్లె వద్ద మున్సిపల్ వాటర్ సప్లై సంపును మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదనపల్లె పట్టణంలో నీటి లభ్యత, నీటి సరఫరా వివరాలు, అమృత్ పథకంలో పెట్టిన ప్రతిపాదనలు తెలుసుకునేందుకు వచ్చానన్నారు. తాగునీటి సరఫరా విభాగానికి అమృత్ -2 పథకంలో భాగంగా రూ.17 కోట్లు త్వరలోనే మంజూరవుతాయన్నారు. వాటర్ ట్యాంకులు, నీటి సరఫరా తనిఖీ చేసి లోపాలను సరిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ శిరీష, సిబ్బంది పాల్గొన్నారు.

బి.కొత్తకోటకు సమ్మర్ స్టోరేజీ ట్యాంకులు



మున్సిపాలిటీ నీటి సరఫరా వివరాలను తెలుసుకుంటున్న ఎస్ఈ శ్రీనాథరెడ్డి

బి.కొత్తకోట: బి.కొత్తకోట నగర పంచాయతీ ప్రజలకు శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారం కోసం చెరువులను సమ్మర్‌స్టోరేజీ ట్యాంకులుగా మార్చేందుకు పరిశీలనలు చేపట్టామని మున్సిపల్‌శాఖ ఇంజనీరింగ్, ప్రజారోగ్య విభాగం అనంతపురం ఎస్ఈ ఆర్.శ్రీనాథ్‌రెడ్డి చెప్పారు. శుక్రవారం ఆయన ప్రజారోగ్య శాఖ ఈఈ చెన్నకేశవరెడ్డి, రాయచోటి డీఈ సతీష్‌తో కలిసి బి.కొత్తకోటలో విస్తృత పరిశీలన చేశారు. స్థానిక సంతబజారు, నగర పంచాయతీ కార్యాలయ ఆవరణలోని నీటి పథకాలను పరిశీలించారు. తాగునీటి సరఫరా విధానం, నీటి వనరుల లభ్యత, ప్రజలకు అవసరమైన తాగునీరు సామర్థ్యం, భవిష్యత్ అవసరాలపై అధికారులతో సమీక్షించారు.

అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

మదనపల్లె : ప్రస్తుతం వేసవికాలం సందర్భంగా ఎండలు అధికంగా ఉండటంతో అగ్నిప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మదనపల్లె డీఎస్పీ కేశప్ప అన్నారు. శుక్రవారం స్థానిక అగ్నిమాపక కార్యాలయంలో అగ్నిమాపక అధికారి మాబూసుబాన్‌తో కలిసి అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభించారు. అవగాహన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏదైనా అగ్నిప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు మొదటగా 101కు సమాచారం అందించాలన్నారు. ఇళ్లల్లో మండే పదార్థాలు టపాకాయలు, లైటర్లు, అగ్గిపెట్టెలు చిన్నపిల్లలకు దూరంగా ఉంచాలన్నారు. ఐఎస్ఐ కలిగిన ఎలక్ట్రిక్ వైరింగ్ పరికాలను వినియోగించి విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌ను నివారించాలన్నారు. వంటగదిలో గాలి, వెలుతురు బాగా ఉండేలా చూసుకోవాలన్నారు. నాణ్యమైన గ్యాస్‌ట్యూబ్ వాడాలన్నారు. గ్యాస్ సిలిండర్ రెగ్యులేటర్ వాల్వు వాడిన వెంటనే ఆఫ్ చేయాలన్నారు. అగ్నిమాపక అధికారి మాబూసుబాన్ మాట్లాడుతూ తాత్కాలిక నిర్మాణాలు, పందిర్లు తక్కువ ఎత్తులో నిర్మాణాలు చేయరాదని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో నివాస గృహాలకు 60 అడుగుల దూరంలో మాత్రమే గడ్డివాములు ఉంచుకోవాలన్నారు. పెట్రోలు బంకుల్లో సెల్‌ఫోన్ వాడకం, ధూమపానం, పూర్తిస్థాయిలో నిషేధమన్నారు.

వాల్మీకిపురం: అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఇన్‌చార్జ్ అగ్నిమాపక అధికారి సుబ్బరాజు అన్నారు. శుక్రవారం అగ్నిమాపక వారోత్సవ కరపత్రాలను విడుదల చేశారు. అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై యంత్రాలు, పరికరాలతో ప్రయోగాత్మకంగా ప్రదర్శించి వివరించారు.

పీలేరు రూరల్ : అగ్నిప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక కేంద్ర అధికారి సుబ్బరాజు అన్నారు. శుక్రవారం స్థానిక అగ్నిమాపక కేంద్ర కార్యాలయంలో అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభించారు.

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తోనే అన్ని వర్గాలు అభివృద్ధి

పీలేరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అన్ని వర్గాలు అభివృద్ధి చెందుతున్నట్లు వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం మండల నాయకులు నాగభూషణం అన్నారు. శుక్రవారం పట్టణంలోని బండ్లవంక, కోటపల్లె తదితర ప్రాంతాల్లో విస్తృతంగా జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నీవే జగన్ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు లలితమ్మ, తాతయ్య, ఉషారాణి, అరుణ, ప్రసాద్, శివకుమార్ పాల్గొన్నారు.

హామీలన్నీ నెరవేర్చిన ఘనత జగన్‌దే

వాల్మీకిపురం: సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలే కాకుండా ఇవ్వనివి కూడా నెరవేర్చి పేదల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకొని చరిత్రలో నిలిచారని మండలంలోని గండబోయనపల్లి సర్పంచ్ గుర్రప్ప అన్నారు. శుక్రవారం గండబోయనపల్లిలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని గృహసారథులు, సచివాలయ కన్వీనర్లతో కలసి ఆయన నిర్వహించారు.

కలికిరి: జగనన్నే మా భవిష్యత్తు... మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా మండలంలో వైఎస్సార్‌సీపీ నాయకులు వాడవాడలా ఇంటింటి ప్రచారం చేపట్టారు. మేడికుర్తి పంచాయతీ పరిధిలోని పసలవాండ్లపల్లి, కురవపల్లి, కొమ్మేపల్లి, మజ్జిగవాండ్లపల్లి, కూకటివాండ్లపల్లిలలో మండల ప్రత్యేక ఆహ్వానితుడు రత్నశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గృహసారథులు ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాల లబ్ధి తీరును విచారించారు. మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రమేష్ కుమార్ రెడ్డి, రెడ్డెప్ప తదితరులు పాల్గొన్నారు.



పీలేరు: జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో నాయకులు

కేవీపల్లె : మండలంలోని నూతనకాల్వ, వగళ్ల పంచాయతీల్లో శుక్రవారం నిర్వహించిన జనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నీవే జగన్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి , మాజీ జెడ్పీటీసీ జయరామచంద్రయ్య, నాయకులు రవికుమార్‌రెడ్డి, కోర్టు సుబ్బారెడ్డి, ఆంజినేయులు, రామకొండారెడ్డి, ఖాదర్‌బాషా, హర్షవర్ధన్‌రెడ్డి, సిద్ధయ్య తదితరులు పాల్గొన్నారు.

కలకడ : ప్రతి ఇంటికీ అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదే అని సింగిల్‌విండో అధ్యక్షుడు కమలాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎంపీపీ శ్రీదేవి, వైస్ ఎంపీపీ జల్లా క్రిష్ణకుమారి, కోన సర్పంచ్ జల్లా రాజగోపాల్‌రెడ్డి, సచివాలయాల కన్వీనర్ మోహన్‌రాజ్ తదితరులు జగనన్నే మా భవిషత్ నిర్వహించారు.

కురబలకోట: మండలంలోని చేనేతనగర్‌లో శుక్రవారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. నందిరెడ్డిగారిపల్లె సచివాలయ కన్వీనర్ బండపల్లె కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గృహ సారథులతో కలసి ఇంటింటా పర్యటించారు. ఉప సర్పంచ్ సత్యం, వేమనారాయణరెడ్డి, ముబారక్, అర విందర్ రెడ్డి, నూర్ మహమ్మద్, నౌహీరా,కరీముల్లా పాల్గొన్నారు.

రామసముద్రం: జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల ప్రజాప్రతినిధులు ఇంటింటా పర్యటించారు. కురిజల, ఎలవానెల్లూరు, రామసముద్రం , ఊలపాడు, పెద్దకురప్పల్లె, నారిగానిపల్లె, చొక్కాండ్లపల్లి, మాలేనత్తం, అరికెల తదితర పంచాయతీల్లో ఇంటింటా వెళ్లి స్టిక్కర్లు అంటించారు.

బహిరంగ ప్రకటన

యావన్మందికి తెలియజేయడం ఏమనగా, నా క్లయింట్ అయిన, గుర్రాల వేణుగోపాల్‌రెడ్డి S/o జి.రెడ్డెప్ప రెడ్డి, గౌనివారిపల్లి, అంగళ్లు విలేజి మరియు పోస్టు, కురబలకోట మండలం, అన్నమయ్య జిల్లాలో కాపురముంటూ, ఇన్‌జంక్షన్ కొరకు **O.S.No.235 of 2023** గౌరవ ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి, మదనపల్లె వారి కోర్టులో **O.S.No.235 of 2023** దావాను దాఖలు చేసి, క్రింది షెడ్యూల్ ఆస్తిలో ఎవరు ప్రవేశించరాదని, **I.A.No.346 of 2023,** టెంపరరీ ఇన్‌జంక్షన్ కొరకు పిటీషన్ వేసియున్నారు. కానీ ప్రతివాదులు అయిన ఆర్.రెడ్డెప్ప, వి.ఆదినారాయణ, వి.ఎల్లప్ప, వి.జయరామిరెడ్డి మరియు కె.ప్రకాష్ రెడ్డి కలసి రెవిన్యూ అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి, పట్టా పొందాలను కొంటున్నారు. నా క్లయింట్ 29.05.1997, డాక్యుమెంట్ నెం.2699/1997 ద్వారా స్వాధీన పరచుకొన్నారు. తరువాత 04.12.1997, డాక్యుమెంట్ నెం. 5592/1997, ద్వారా Ac 1-75 Cents, డి.పి.మాధవరెడ్డికి అమ్మి, మిగిలిన క్రింది షెడ్యూల్ ఆస్తిని అనుభవించు కొనుచున్నాడు. కావున క్రింది ఆస్తికి సంబంధించి ఎవరైనా ఎలాంటి లావాదేవీలు చేసిన చెల్లవు మరియు వారిపై క్రిమినల్ మరియు సివిల్ చర్యలు తీసుకోబడును.

SCHEDULE

Chittoor District (at Present Annamayya District)-Madanapalle Sub-District-Kurabalakota Mandal-Mudivedu Revenue Village and Panchayat-Sircar Dry-D.No.256-2 and extent of Ac.3-50 Cents paiki Ac.1-75 Cents.

Bounded on:

East: Land of Mahal Buddan Saheb.
West: Land of Governement Road and Others Land.
North: Road towards Madnapalle to Kadapa.
South: Land of Satya.

C.V.RAMANA MURTHY, B.Com., LLM., Advocate,
Madanapalli, Cell: 9652031772.